ఈ-పేపర్ తెలుగు డైలీ | 8PM

# ఇయ్యాల్టి NEWS

Local 2 GlobaL

https://epaper.eyyaltynews.in/

గురువారం 03 సెప్టెంబర్ 2026

## సైదాబాద్ ఫ్లైఓవర్ ఓపెన్.. ట్రాఫిక్‌కు ఇక టాటా!

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, సెప్టెంబర్ 3:**



సిటీ ట్రాఫిక్‌కు మరో బిగ్ రిలీఫ్.. సైదాబాద్ స్టీల్ బ్రిడ్జిని సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. రూ.625 కోట్లతో 3.25 కిలోమీటర్ల మేర నాలుగు లేన్లతో నిర్మించిన ఈ బ్రిడ్జి నేటి నుంచి జనాలకు అందుబాటులోకి వచ్చింది. చంచల్‌గూడ జైలు నుంచి యాదగిరి థియేటర్ వరకు సాగిన ఈ ఫ్లైఓవర్‌తో మలక్‌పేట్, సంతోష్‌నగర్, సైదాబాద్, కంచన్‌బాగ్, చంచల్‌గూడ ఏరియాల ట్రాఫిక్ కష్టాలు తగ్గనున్నాయి. పీక్ అవర్స్‌లో మరింత ఈజీ జర్నీ కానుంది. ఇప్పటివరకు 40 నిమిషాలు పట్టే దారి.. బ్రిడ్జి మీదుగా కేవలం 15 నిమిషాల్లో చేరే ఛాన్స్ ఉంది. హైదరాబాద్ రోడ్లపై ట్రాఫిక్ తలనొప్పికి ఇది మంచి రిలీఫ్ ప్యాకేజీ..



# బర్తరఫ్ ఖేల్ ఖతం..
# దుకాణ్ బంద్!

- కాంగ్రెస్ ఖిల్లాలో..కొండా వర్సెస్ రేవంత్
- సీఎం రేవంత్ బ్లాక్ మెయిల్ చేసిండు ..
- ఫుల్ సీరియస్ ఐన సురేఖ అక్క!
- 'తగ్గేదే లే' అంటున్న కొండా దంపతులు!
- కుర్చీ పోయినా క్రేజ్ పోదు ..
- మురళీ అన్న మీసం మెలేసి సవాల్ !
- తెలంగాణల గరం గరం రాజకీయం!

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, సెప్టెంబర్ 3:**

గాంధీభవన్‌లో గరం గరం రాజకీయం నడుస్తాంది. నిన్నటి దాకా మంత్రిగా ఉండి ఐతేందీ.. సురేఖ అక్కా మాట వినలేదని చెప్పి సీఎం రేవంత్ రెడ్డి ఏకంగా గవర్నర్‌కు లెటర్ పంపి బర్తరఫ్ చేయించేసిండు.. దానికి ఆన్సర్ ఇస్తూ, "నన్ను బ్లాక్ మెయిల్ చేసితినే బయటపడదొబ్బిన్రు, తప్పు చేయకున్నా నన్నెందుకు తీసేసిండ్రు.. షోకాజ్ నోటీస్‌కు ఆన్సర్ ఇచ్చినా కదా" అని కొండా సురేఖ రేవంత్ మీద పక్కా ఓపెన్ ఫైర్ చేసింది. "నా కూతురు చెప్పిన మాటలకి నన్ను టార్గెట్ చేయడం ఏందిరా భాయ్ అని రచ్చ లేపింది.

**మీసం మెలేసిన కొండా మురళీ.. వరంగల్ అడ్డాలో కొండా దంపతుల ధమాకా!**

అక్కడ పట్నంలో సీఎం ఆర్డర్ వేస్తే, ఇక్కడ వరంగల్ అడ్డాలో కొండా మురళీ తొడగొట్టి, మీసం మెలేసిండు..మమ్మల్ని కుర్చీ నుంచి దించొచ్చు కానీ, జనాల గుండెల్లోంచి తీసెయ్యలేరు బాస్..ఇది కొండా బ్యాండ్ మార్క్ ఎప్పుడూ ఒకేలా ఉంటది, తగ్గేదే లేదు అని ఓపెన్ వార్నింగ్ ఇచ్చిండు.





**కూతురు కామెంట్ -- హైకమాండ్ సీరియస్:**

సురేఖ అక్క కూతురు సుస్మితా పటేల్ సీఎంపై చేసిన కామెంట్లతో అసలు మంట స్టార్ట్ ఐంది. రేవంత్ అన్న కూడా ఊరుకోకుండా ఢిల్లీ దాకా మేటర్ తీసుకెళ్లి ఫుల్ స్క్రాప్ చేసేశాడు.

మంత్రి రాజీనామా చేయమంటే నై అని చెప్పింది. దాంతో రేవంత్ అన్న ఏమాత్రం లేట్ చేయకుండా గవర్నర్ దగ్గరకు డ్రాఫ్ట్ పంపి 'డిస్మిస్' ఆర్డర్ చేతులో పెట్టేసిండు..

**బీసీ కార్డు -- కౌంటర్ స్కెచ్**

సురేఖ అక్కను తీసెయ్యగానే బీసీ రాజకీయం వేడెక్కకుండా, రేవంత్ అన్న పక్కా తెలంగాణ స్టైల్‌లో బిసి లీడర్లు గద్వాల విజయలక్ష్మి, సుధారాణి, నెరళ్ల శారదలకు గటాకట్ ప్రమోషన్లు ఇచ్చి నోర్లు మూపించిండు.మొత్తానికి కాంగ్రెస్ దర్బార్‌లో 'కొండా' ఎపిసోడ్ మాత్రం పైసా వసూల్ సీన్లను మించి డ్రామా క్రియేట్ చేసింది భాయ్..

## కొండా ఎపిసోడ్‌కు ఖతం..
## బర్తరఫ్‌కు రంగం రెడీ!



**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, సెప్టెంబర్ 3:**

రాష్ట్ర కాంగ్రెస్‌లో కొద్దిరోజులుగా నడుస్తున్న కొండా సురేఖ ఎపిసోడ్‌కు ఫుల్‌స్టాప్ పడింది.. మంత్రి పదవి నుంచి ఆమెను తొలగించేందుకు సీఎం రేవంత్‌రెడ్డి గవర్నర్ శివప్రసాద్ శుక్లాకు లేఖ పంపారు. ఇప్పటికే ఏఐసీసీ క్లియరెన్స్ రావడంతో బర్తరఫ్ ఖాయం అయినట్టే. రాజీనామా చేయాలని కోరినా సురేఖ అక్క "ససేమిరా"లిలి అంటూ నో చెప్పడంతో సీఎం నేరుగా బర్తరఫ్‌కు లెటర్ పంపారు. గవర్నర్ ఆమోదం పడితే మంత్రి పదవి నుంచి కొండా సురేఖ అవుట్.. దీంతో ఇన్నాళ్లుగా గాంధీభవన్‌లో గరం గరం నడిచిన రాజకీయ డ్రామాకు తెరపడనుంది.

## అంబర్‌పేట్‌లో సాయం.. లబ్ధిదారులకు భరోసా!

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, సెప్టెంబర్ 3:**



అంబర్‌పేట్‌లోని గోల్నాక ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌లో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం జోరుగా జరిగింది. ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ 52 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు అందజేశారు. మొత్తం రూ.20.33 లక్షల ఆర్థిక సాయం లబ్ధిదారులకు అందింది. ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ అండగా నిలుస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. చెక్కులు చేతికి అందడంతో లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు.



## శంకర్‌నగర్‌లో రోడ్డు షురూ.. జనాలకు దారే దారి!

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, సెప్టెంబర్ 3:**

గోల్నాక డివిజన్ శంకర్‌నగర్‌లో స్థానికుల రిక్వెస్ట్‌కు రెస్పాన్స్ ఇస్తూ రూ.5 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డును అంబర్‌పేట్ ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానికులతో ముచ్చటించిన ఎమ్మెల్యే.. వారి సమస్యలు, అవసరాలు అడిగి తెలుసుకున్నారు. జనాలకు కావాల్సిన మౌలిక వసతులు కల్పించడమే టార్గెట్‌గా.. అవసరానికి తగ్గట్టు డెవలప్‌మెంట్ పనులు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ఫీజు బకాయిలు..
## స్టూడెంట్లకు కష్టాలే కష్టాలు!
### సెక్రటేరియట్ ముట్టడి.. దీపక్‌రెడ్డి అరెస్ట్!

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, సెప్టెంబర్ 3:**



తెలంగాణలో 40 లక్షల మంది విద్యార్థుల లైఫ్‌తో కాంగ్రెస్ సర్కార్ ఆటలాడుతోందని బీజేపీ నేతలు ఫైర్ అయ్యారు. పెండింగ్‌లో ఉన్న రూ.15 వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే రిలీజ్ చేయాలని డిమాండ్ చేశారు. బకాయిలు విడుదల కాక విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమై, ఉద్యోగ అవకాశాలు కోల్పోయే పరిస్థితి వచ్చిందన్నారు. విద్యార్థుల గొంతుకను సర్కార్‌కు వినిపించేందుకు సచివాలయానికి వెళ్లిన బీజేపీ జిల్లా అధ్యక్షుడు లంకల దీపక్‌రెడ్డిని పోలీసులు అరెస్ట్ చేసి అంబర్‌పేట్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. విద్యార్థుల హక్కుల కోసం పోరాటం ఆగదని బీజేపీ నేతలు స్పష్టం చేశారు.

## కాప్రా..కీసర జోన్‌లో క్రీడల జోష్.. టాలెంట్‌కు సెలెక్షన్ డోస్!
### కబడ్డీ నుంచి క్రికెట్ దాకా.. స్కూల్ కిడ్స్‌కు గోల్డెన్ ఛాన్స్!

**ఇయ్యాల్టి న్యూస్, మేడ్చెల్, సెప్టెంబర్ 3:**



కాప్రా..కీసర జోన్‌లో స్కూల్ పిల్లలకు క్రీడల సందడి షురూ కానుంది. 70వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జోనల్ లెవల్ టోర్నమెంట్--కమ్--సెలెక్షన్స్‌ను ఈనెల 8 నుంచి 11 వరకు బండ్లగూడలోని ఆర్మీ స్పోర్ట్స్ అకాడమీలో నిర్వహించనున్నట్టు జోనల్ సెక్రటరీ ఆవుసుల మనోహర్ తెలిపారు.సెప్టెంబర్ 8న కబడ్డీ, వాలీబాల్, 9న ఖో-ఖో, 10న అండర్--14 క్రికెట్ బాలుర సెలెక్షన్స్, 11న అండర్--17 క్రికెట్ బాలుర సెలెక్షన్స్ జరుగుతాయి. అండర్--14, అండర్--17 బాలబాలికలకు పోటీలు ఉంటాయి.కాప్రా--కీసర జోన్ పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేట్, సీబీఎస్ఈ , ఐసీఎస్ఈ స్కూళ్ల అర్హులైన విద్యార్థులు పాల్గొని తమ టాలెంట్ చూపించాలని నిర్వాహకులు కోరారు.జోనల్ స్థాయిలో సత్తా చాటిన వారిని తదుపరి స్థాయి పోటీలకు ఎంపిక చేస్తారు.















## కోర్టు దాటి.. కంట్రీ దాటి!
### లాయర్లకు గ్లోబల్ ఛాన్సులే ఛాన్సులు!

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, సెప్టెంబర్ 3:**

భారతీయ లాయర్లకు యూకే, యూఎస్, దుబాయ్‌లో మంచి మౌకాలు ఉన్నాయ్.. టాలెంట్ ఉంటే ఇంటర్నేషనల్ ఫీల్డ్‌లో దూసుకుపోవచ్చని ప్రముఖ న్యాయవాది పూజారి నాగేశ్వరరావు అన్నారు. రంగారెడ్డి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విదేశాల్లో న్యాయవృత్తి అవకాశాలు, ప్రాక్టీస్ విధానంపై అవగాహన సదస్సు జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన నాగేశ్వరరావు మాట్లాడుతూ.. ప్రతి దేశంలో క్వాలిఫికేషన్, లైసెన్సింగ్, బార్ ఎగ్జామ్, రిజిస్ట్రేషన్ రూల్స్ వేరుగా ఉంటాయని తెలిపారు. కార్పొరేట్, కమర్షియల్, ఇంటర్నేషనల్ లా, ఆర్బిట్రేషన్, ఇమ్మిగ్రేషన్, కన్సల్టెన్సీ, కంప్లయెన్స్ వంటి రంగాల్లో అవకాశాలున్నాయని వివరించారు. యువ లాయర్లు లీగల్ నాలెడ్జ్‌తో పాటు టెక్నాలజీ, ఇంగ్లీష్, కమ్యూనికేషన్ స్కిల్స్ పెంచుకుంటే గ్లోబల్‌గా సత్తా చూపొచ్చన్నారు. సదస్సులో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు విప్లవ్ రెడ్డి, కార్యదర్శి వోద్యారపు రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కొండా బర్తరఫ్‌తో దుమారం..
## రేవంత్‌కు కూతురు శాపం!



**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, సెప్టెంబర్ 3**

:కొండా సురేఖ బర్తరఫ్‌తో తెలంగాణ కాంగ్రెస్‌లో రాజకీయ గరం గరం మొదలైంది. తన తల్లికి అన్యాయం జరిగిందంటూ సురేఖ కుమార్తె సుస్మిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. "మా అమ్మ గొంతును ఎవ్వరూ నొక్కలేరు.. రేవంత్‌రెడ్డిని శపిస్తున్నా" అంటూ ఘాటు కామెంట్లు చేశారు. అంతేకాదు.. తన తల్లి ప్రాతినిధ్యం వహిస్తున్న పరకాల నుంచే రేవంత్ పోటీ చేయాలని సవాల్ విసిరారు. సీఎం రేవంత్‌రెడ్డి సోదరుడికి సంబంధించిన షెల్ కంపెనీకి తక్కువ ధరకు భూములు కేటాయించారన్న సుస్మిత ఆరోపణలతో వివాదం ముదిరింది. దీనికి జి.చిన్నారెడ్డి చేసిన టికెట్లలో నగదు వ్యాఖ్యలు మరింత కాక రేపాయి. కాంగ్రెస్ అధిష్ఠానం జోక్యంతో కొండా సురేఖను కేబినెట్ నుంచి తొలగించాలని నిర్ణయం తీసుకోగా.. చిన్నారెడ్డి నియామకంపైనా వేటు పడింది. దీంతో హస్తం పార్టీలో ఇంటర్నల్ వార్ పీక్స్‌కు చేరింది!

## రైతు కన్నీళ్లు.. సర్కార్‌కు కేటీఆర్ వార్నింగ్!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, సెప్టెంబర్ 3**



:రైతు సమస్యలపై బీఆర్ఎస్ చేపట్టిన మహా ధర్నాలో కేటీఆర్ గరం గరం కామెంట్లు చేశారు. మిర్యాలగూడను ఒకప్పుడు తెలంగాణ రైస్ బౌల్‌గా తీర్చిదిద్దామని.. ఇప్పుడు రైతుల కోసం ధర్నా చేయాల్సిన దుస్థితి వచ్చిందన్నారు. పంటలు ఎండిపోతుంటే రైతులు కన్నీళ్లు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు కాలేదని, రూ.2 లక్షల రుణమాఫీ పేరుతో రైతులను మోసం చేసిందని మండిపడ్డారు.నాగార్జునసాగర్ ఎడమ కాలువ ద్వారా 10 రోజుల్లో నీళ్లు విడుదల చేసి, స్పష్టమైన షెడ్యూల్ ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎప్పుడు.. ఎన్ని నీళ్లు.. ఎన్ని తడులకు ఇస్తారో చెప్పాలన్నారు. లేదంటే కోదాడ నుంచి హాలియా వరకు పాదయాత్ర చేసి సర్కార్‌కు దిమ్మతిరిగేలా పోరాటం చేస్తామని హెచ్చరించారు. సెప్టెంబర్ 14లోపు నీటి షెడ్యూల్ ప్రకటించాలని డెడ్‌లైన్ పెట్టారు.

ఇయ్యాల్టి NEWS
Local 2 GlobaL
https://epaper.eyyaltynews.in/



## మార్కెట్‌కు మళ్లీ ఝలక్..బుల్ రన్‌కు బ్రేక్.. ఇన్వెస్టర్లకు షాక్!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, సెప్టెంబర్ 3**



:దేశీ స్టాక్ మార్కెట్‌కు గురువారం మాందీ సీన్ కనిపించింది. మొదట లాభాల్లో దూసుకెళ్లిన సూచీలు.. చివర్లో అమ్మకాల దెబ్బకు ధలేల్ అయ్యాయి. పెరుగుతున్న క్రూడ్ ఆయిల్ రేట్లు, ద్రవ్యోల్బణం టెన్షన్‌తో ఇన్వెస్టర్లు జాగ్రత్త పడ్డారు. బాండ్ ఈల్డ్స్ కదలికలతో వడ్డీ రేట్లు ఎక్కువకాలం ఉండొచ్చన్న అంచనాలు కూడా మార్కెట్‌ను దెబ్బతీశాయి.సెన్సెక్స్ 417 పాయింట్లు కోల్పోయి 76,152 వద్ద, నిఫ్టీ 41 పాయింట్లు తగ్గి 23,873 వద్ద క్లోజయ్యాయి. నిఫ్టీకి 24 వేల మార్క్ అడ్డా కాగా.. 23,800 కీలక సపోర్ట్‌గా ఉంది. ఇది కూడా జారితే 23,600 వరకు పడే ఛాన్స్ ఉందని నిపుణులు చెబుతున్నారు.రియల్టీ 2 శాతానికి పైగా డౌన్ కాగా.. మరోవైపు రూపాయి కాస్త రికవరీ అయి రూ.94.48 వద్ద నిలిచింది.

# జగన్నాథుడి ఖజానా..
# ఫుల్ సేఫ్.. పైసా పైసాకు లెక్క పక్కా!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, సెప్టెంబర్ 3:**



పూరీ జగన్నాథుడి ఖజానా ఎంతుందో ఆలయ యాజమాన్యం లెక్క తేల్చేసింది. ఆగస్టు 31 నాటికి బ్యాంకుల్లో ఏకంగా రూ.1,912 కోట్లకు పైగా డిపాజిట్లు ఉన్నాయని ఎస్‌జేటీఏ వెల్లడించింది. ఇందులో కార్పస్, ఫౌండేషన్, టెంపుల్ ఫండ్లలో రూ.1,811 కోట్లు ఉండగా.. మరో రూ.100 కోట్లకు పైగా సేవింగ్స్, కరెంట్, ఫ్లెక్సీ ఖాతాల్లో ఉన్నాయి. భక్తుల కానుకలు, విరాళాలు, గనులు, క్వారీలు, ఎఫ్‌డీ వడ్డీలు, భూముల ఆదాయం, ప్రభుత్వ గ్రాంట్లు ఆలయానికి ప్రధాన ఆదాయ మార్గాలు. వీటిని క్రమం తప్పకుండా ఆడిట్, అకౌంటింగ్‌తో పక్కా మెయింటెన్ చేస్తున్నామని అధికారులు తెలిపారు. జూన్ 2024లో ఒడిశా సర్కార్ ఇచ్చిన రూ.500 కోట్ల కార్పస్ ఫండ్ కూడా ఇందులో భాగమే. ఇక హుండీ కానుకలను రోజూ లెక్కించి డిజిటల్‌గా వెల్లడిస్తున్నారు. 'సమర్పణ్' డిజిటల్ హుండీకి ఇప్పటివరకు రూ.56.7 లక్షల విరాళాలు వచ్చాయి.

## కొండా సురేఖ సీన్‌పై రాజగోపాల్ రెడ్డి ఫైర్..
## హైకమాండ్‌దే ఫైనల్ ఫర్మాన్.. !

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, సెప్టెంబర్ 3:**



కొండా సురేఖ వ్యవహారం తెలంగాణ కాంగ్రెస్‌లో హాట్‌టాపిక్‌గా మారిన వేళ.. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి క్లారిటీ ఇచ్చారు. "సురేఖపై కంప్లీట్ రిపోర్ట్ హైకమాండ్ దగ్గర ఉంది.. పార్టీ ఏ నిర్ణయం తీసుకున్నా ఆమె కట్టుబడి ఉండాల్సిందే" అని తేల్చేశారు. మునుగోడులో డెవలప్‌మెంట్ పనుల తర్వాత మీడియాతో మాట్లాడిన ఆయన.. కేబినెట్ విస్తరణ, పునర్వ్యవస్థీకరణ అంతా కాంగ్రెస్ పెద్దలే చూసుకుంటారని చెప్పారు. ఇక పదేళ్లు బీఆర్ఎస్‌తో కొట్లాడిన కాంగ్రెస్ కార్యకర్తలకు న్యాయం చేయడమే తన ఫస్ట్ ప్రియారిటీ అని రాజగోపాల్ రెడ్డి స్పష్టం చేశారు. కార్యకర్తల సంక్షేమంపైనే తన ఫుల్ ఫోకస్ ఉందన్నారు. సురేఖను మంత్రి పదవి నుంచి తీసేయాలంటూ సీఎం రేవంత్ గవర్నర్‌కు లేఖ రాశారన్న వార్తల నడుమ.. ఈ వ్యాఖ్యలు పొలిటికల్‌గా మరింత వేడి రాజేశాయి..

## సురేఖకు కేఏ పాల్ బంపర్ 'ఆఫర్'...
## మా పార్టీలోకి రా బేగం!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, సెప్టెంబర్ 3:**



మంత్రి కొండా సురేఖ రాజీనామా ఎపిసోడ్ తెలంగాణ పాలిటిక్స్‌లో ఫుల్ హీట్ పెంచుతోంది. సీఎం రేవంత్‌కు వ్యతిరేకంగా సురేఖ కుమార్తె చేసిన ఆరోపణలతో మొదలైన రచ్చ.. అధిష్ఠానం ఆదేశాలతో రాజీనామా దాకా వచ్చినట్టు ప్రచారం జోరందుకుంది. ఈ సీన్‌లో ప్రజాశాంతి పార్టీ చీఫ్ కేఏ పాల్ ఇంట్రెస్టింగ్ ఆఫర్ ఇచ్చారు. సురేఖ తమ పార్టీలోకి వస్తే తలుపులు ఎప్పుడూ ఓపెన్‌గానే ఉంటాయని, వేరే పార్టీలోకి పోవద్దని సూచించారు. కాంగ్రెస్‌లో రెడ్డి నేతల పదవులకే సెక్యూరిటీ ఉందని.. బీసీ, బడుగు, బలహీన వర్గాల నేతలకు పదవీ గ్యారంటీ లేదని ఆరోపించారు. బీసీలకు కాంగ్రెస్‌లో సరైన గుర్తింపు లేదని విమర్శించిన పాల్.. బడుగు వర్గాలకు న్యాయం చేసేది తమ ప్రజాశాంతి పార్టీయేనన్నారు. సురేఖ తమ పార్టీలోకి వస్తే గౌరవం, పెద్ద పోస్టు ఇస్తామని హామీ ఇచ్చారు. దీంతో పాల్ ఆఫర్ ఇప్పుడు పొలిటికల్ సర్కిల్స్‌లో హాట్ టాపిక్ అయింది.

## విజయ్ పేరుతో 'డీప్‌ఫేక్' దందా..ఫ్రీ మనీ అంటూ మోసం.. !

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, సెప్టెంబర్ 3**



:తమిళనాడు సీఎం విజయ్ పోలికలతో తయారు చేసిన ఏఐ డీప్‌ఫేక్ వీడియోలు సోషల్ మీడియాలో రచ్చ చేస్తున్నాయి. ఆర్థిక సాయం చేస్తామంటూ నకిలీ హామీలు ఇస్తూ.. అమాయకులను ఆగం చేసేందుకు సైబర్ మోసగాళ్లు ఈ వీడియోలను వాడుతున్నట్టు పోలీసులు గుర్తించారు. వీడియోలో విజయ్ మాట్లాడుతున్నట్టు హిందీ ఆడియో పెట్టి.. సాయం కావాలంటే ప్రత్యేక వాట్సాప్ నంబర్‌కు కాల్ చేయాలని చెబుతున్నారు. సైబర్ పెట్రోలింగ్‌లో విషయం బయటపడటంతో సీబీ సీఐడీ సైబర్ క్రైమ్ సెల్ సెప్టెంబర్ 1న కేసు పెట్టింది. ఫేక్ ఫేస్‌బుక్ ఖాతాల ద్వారా వీడియోలు షేర్ చేసినట్టు గుర్తించి.. వివరాలు, లాగ్స్ ఇవ్వాలని మెటాను కోరింది. పలు వీడియోలు పాకిస్థాన్ ఆధారిత ఖాతాల నుంచి షేర్ అయినట్టు కూడా గుర్తించారు. ఈ ఫేక్ దందా వెనుక సూత్రధారుల కోసంలిలి దర్యాప్తు స్పీడప్ చేశారు. ఇలాంటి వీడియోలు నమ్మొద్దని, వాట్సాప్ గ్రూపుల్లో చేరొద్దని, తెలియని నంబర్లకు ఫోన్ చేయొద్దని పోలీసులు హెచ్చరించారు.

## ఢిల్లీలో 'కాక్రోచ్' పాలిటిక్స్..
### ఆప్‌పై ఫుల్ ఫైర్.. కొత్త పార్టీతో బ్రహ్మభట్ బరిలోకి!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, సెప్టెంబర్ 3:**



దేశ రాజధాని ఢిల్లీలో 'కాక్రోచ్ జనతా పార్టీ డెమోక్రటిక్' పేరుతో కొత్త పొలిటికల్ పార్టీ ఆవిర్భవించింది. వ్యవస్థాపకుడు మనీష్ బ్రహ్మభట్ గురువారం పార్టీని లాంచ్ చేశారు. ప్రజలు రక్తం, చెమటోడ్చి నిర్మించిన ఉద్యమాన్ని ఆప్ నేతలు స్వార్థం కోసం హైజాక్ చేశారని ఆయన ఆరోపించారు.ఉద్యమంలో గ్రౌండ్ లెవల్‌లో పోరాడిన వాలంటీర్లను పక్కనబెట్టి.. కొందరు ఇళ్లల్లో కూర్చొని ఏకపక్షంగా 12 మందితో కమిటీ పెట్టారని మండిపడ్డారు. తమ ప్రతిపాదనలను పట్టించుకోకుండా ఆప్‌తో లింకున్న వ్యక్తులకే ప్రాధాన్యం ఇచ్చారని విమర్శించారు. అన్నా హజారే అవినీతి వ్యతిరేక ఉద్యమాన్ని కూడా కేజ్రీవాల్ తన స్వార్థానికి వాడుకున్నారని బ్రహ్మభట్ ఘాటు కామెంట్స్ చేశారు. ప్రజా ఉద్యమాలకు డెమోక్రటిక్ ఆల్టర్నేటివ్ ఇవ్వాలనే ఉద్దేశంతోనే కొత్త పార్టీ పెట్టామని స్పష్టం చేశారు.

## మోడీకి 'మానస్' మహాకావ్య దర్శన్..కిర్గిజ్ 'మహాభారతం' ఇదే.. !

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, సెప్టెంబర్ 3:**



కిర్గిజ్‌స్థాన్‌లో ప్రధాని మోదీకి ఆ దేశపు అద్భుత కల్చరల్ సీన్ కనిపించింది. బిష్కెక్‌లో ప్రముఖ మనస్‌చీ రిస్బై ఇసాకోవ్ దాదాపు 5 లక్షల పంక్తుల 'మానస్' మహాకావ్యాన్ని పవర్‌ఫుల్‌గా ఆలపించగా.. మోదీ ప్రత్యక్షంగా వీక్షించారు. శతాబ్దాలుగా నోటి మాటగా తరతరాలకు వస్తున్న 'మానస్'.. కిర్గిజ్ ప్రజల చరిత్ర, సంస్కృతి, ఆధ్యాత్మికతకు దిల్ లాంటి గుర్తింపు కిర్గిజ్ విద్యావేత్తల ప్రకారం.. 'మానస్', భారత మహాభారతం రెండింటిలోనూ స్నేహం, సహనం వంటి ఉమ్మడి విలువలు కనిపిస్తాయి.మానస్ అనే వీరుడి చుట్టూ తిరిగే ఈ మహాకావ్యంలో యుద్ధాలే కాదు.. స్నేహాలు, పెళ్లిళ్లు, ద్రోహాలు, వలసలు, నాయకత్వం, గౌరవం వంటి ఎన్నో అంశాలున్నాయి. కిర్గిజ్ జీవన విధానం, ఆచారాలు, మతం, వైద్యం, భౌగోళిక పరిజ్ఞానం కూడా ఇందులో కనిపిస్తాయి. ప్రపంచంలోని అతిపెద్ద ఇతిహాసాల్లో ఒకటిగా 'మానస్'కు ప్రత్యేక గుర్తింపు ఉంది.

## ట్రంప్‌కు ఎలక్షన్ టెన్షన్.. ఇరాన్‌తో 'వార్'కు గుడ్‌బై?

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, సెప్టెంబర్ 3**

:అమెరికా మధ్యంతర ఎన్నికలు దగ్గరపడుతుండటంతో అధ్యక్షుడు ట్రంప్ పొలిటికల్ లెక్కలు వేస్తున్నట్టు సమాచారం. ఇరాన్‌తో కొనసాగుతున్న యుద్ధాన్ని ముగించాలా? లేక సైనిక ఆపరేషన్ కంటిన్యూ చేయాలా? అనే దానిపై సీనియర్ సలహాదారులతో ట్రంప్ కీలక మీటింగ్ పెట్టినట్టు వాల్ స్ట్రీట్ జర్నల్ తెలిపింది. యుద్ధానికి ఫుల్‌స్టాప్ పెట్టి.. ఆర్థిక ఆంక్షలు, ఒత్తిడి మాత్రం కంటిన్యూ చేయడం ద్వారా ఇరాన్ అణు కార్యక్రమాన్ని కట్టడి చేయాలని ట్రంప్ భావిస్తున్నట్టు సమాచారం. పెద్ద యుద్ధం ముదిరితే నవంబర్ ఎన్నికల్లో రిపబ్లికన్లకు దెబ్బ పడొచ్చని సీనియర్ నేతలు హెచ్చరించినట్టు తెలుస్తోంది. మరోవైపు మధ్యప్రాచ్యంలో దాదాపు 50 వేల అమెరికా సైనికులు, 19 యుద్ధ నౌకలు సహా భారీ మిలిటరీ మోహరింపు ఉంది. దీంతో ట్రంప్ తీసుకోబోయే నెక్స్ట్ స్టెప్‌పై వరల్డ్ వైడ్‌గా టెన్షన్ నెలకొంది.



## భారత్--బెల్జియం దోస్తీకి కొత్త టర్న్..ట్రేడ్ నుంచి డిఫెన్స్ దాకా.. ఇద్దరు పీఎంల ఫుల్ డిస్కషన్!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, సెప్టెంబర్ 3:**

ప్రపంచంలో గందరగోళం, అనిశ్చితి పెరుగుతున్న టైమ్‌లో భారత్--బెల్జియం దోస్తీకి మరింత స్ట్రాంగ్ బేస్ వేయాలని రెండు దేశాలు డిసైడ్ అయ్యాయి. ప్రధాని మోదీ, బెల్జియం పీఎం బార్ట్ డి వెవర్ గురువారం కీలక భేటీ నిర్వహించారు. ట్రేడ్, డిఫెన్స్, కీలక ఖనిజాలు, క్లీన్ ఎనర్జీ, అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ పై విస్తృతంగా చర్చించి.. సహకారం పెంచుకునేందుకు పలు నిర్ణయాలు తీసుకున్నారు. అనంతరం మోదీ మాట్లాడుతూ.. ప్రపంచం తీవ్ర మార్పులు, సవాళ్లను ఎదుర్కొంటోందన్నారు.

ఆహారం, ఇంధనం, సప్లై చెయిన్ నుంచి ప్రతి రంగంపైనా గ్లోబల్ పరిణామాల ఎఫెక్ట్ ఉందన్నారు. అయినా భారత్ ఎకానమీ మాత్రం స్పీడ్ తగ్గకుండా దూసుకెళ్తోందని చెప్పారు. తాజా త్రైమాసికంలో 7.8 శాతం వృద్ధి నమోదైందని వెల్లడించారు. భారత్ గ్రోత్ ప్రపంచానికి నమ్మకం, కొత్త అవకాశాలు కల్పిస్తోందని మోదీ పేర్కొన్నారు.



## పాలిటెక్నిక్ స్టూడెంట్లకు కేటీఆర్ భరోసా..జీవో 97 ఖతం చేసే దాకా ఫైట్ చేస్తాం!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, సెప్టెంబర్ 3:**

జీవో 97తో ఆగం అవుతున్న పాలిటెక్నిక్ స్టూడెంట్లకు మాజీ మంత్రి కేటీఆర్ దిల్‌సే భరోసా ఇచ్చారు. నల్గొండ టూర్‌లో విద్యార్థులు ఆయన్ను కలిసి తమ సమస్యలు చెప్పుకోగా..

ఈ నెల 7 నుంచి అసెంబ్లీ సెషన్స్ స్టార్ట్ అవుతున్నాయని, మీ సమస్యనే మెయిన్ అజెండాగా తీసుకుని పోరాడతామని చెప్పారు.పాలిటెక్నిక్ కాలేజీల భూములు కొట్టేయడానికే ఈ డెసిషన్ తీసుకున్నారని కేటీఆర్ ఆరోపించారు. ముఖ్యంగా హైదరాబాద్‌లోని విలువైన భూములపై కన్నేశారని.. ఆ ప్రపోజల్‌కు లింక్ పెట్టి స్టూడెంట్లను ఆగం చేస్తున్నారని మండిపడ్డారు.ప్రభుత్వ ప్రతిపాదన ముందుకు పోకుండా అడ్డుకునే బాధ్యత మాదేనని స్పష్టం చేశారు. శక్తి స్కీమ్‌తో పాటు జీవో 97 రద్దు కోసం అసెంబ్లీలో గట్టిగా ఫైట్ చేస్తామని విద్యార్థులకు హామీ ఇచ్చారు.

## కేపీహెచ్‌బీ ప్లాట్లకు ఫుల్ డిమాండ్..
### 16 ప్లాట్లు అమ్ముడుపోయి రూ.47.14 కోట్లు జమ!




**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, సెప్టెంబర్ 3**

:కేపీహెచ్‌బీ పరిధిలో జరిగిన ఓపెన్ వేలం దుమ్మురేపింది. 16 ప్లాట్లు అమ్ముడుపోగా తెలంగాణ హౌసింగ్ బోర్డుకు ఏకంగా రూ.47.14 కోట్ల ఆదాయం వచ్చింది. చదరపు గజానికి రూ.1.60 లక్షల కనీస ధర పెట్టగా.. పోటీతో ఒక ప్లాట్ రూ.2.70 లక్షలు, మరోటి రూ.2.36 లక్షలకు వెళ్లింది. సగటున గజానికి రూ.1.79 లక్షలు పలికింది. వేలంలో 19 మంది బిడ్డర్లు పాల్గొన్నారు. ఇక రాయదుర్గం భూముల వేలం కూడా రికార్డు బద్దలు కొట్టింది. 5.38 ఎకరాలు ఏకంగా రూ.1,447.22 కోట్లకు అమ్ముడయ్యాయి. ఎకరాకు రూ.269 కోట్ల ధర రావడంతో కొత్త రికార్డు నమోదైంది. గత వేలంతో కలిపి 10.63 ఎకరాలకు రూ.2,833.22 కోట్లు వచ్చాయి. హైదరాబాద్ కమర్షియల్ ల్యాండ్స్‌కు ఉన్న భారీ డిమాండ్‌కు ఇదే సాక్ష్యం..

## 'గంజా క్వీన్'కు ఈడీ ఝలక్..9 చోట్ల సోదాలు..
## అక్రమ డబ్బుల గుట్టు తీయడమే టార్గెట్!

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, సెప్టెంబర్ 3:**



గంజాయి కేసుల్లో కీలక నిందితురాలిగా ఉన్న నీతూ బాయి అలియాస్ 'గంజా క్వీన్' కు ఈడీ గట్టి షాక్ ఇచ్చింది. మనీలాండరింగ్ అనుమానాలతో గురువారం హైదరాబాద్‌లో 9 చోట్ల ఏకకాలంలో రైడ్స్ చేసింది. నీతూ బాయి, ఆమె అనుచరుల ఇళ్లు, ఆఫీసుల్లో పత్రాలు, బ్యాంక్ ఖాతాలు, ఆస్తుల వివరాలు జల్లెడ పట్టింది. ఈగల్, ఎక్సైజ్ శాఖలు గతంలో నమోదు చేసిన కేసుల ఆధారంగా ఈడీ పీఎంఎల్‌ఏ కేసు దర్యాప్తు చేస్తోంది. గంజాయి అమ్మకాలతో వచ్చిన కోట్లాది రూపాయలను హవాలా మార్గంలో మళ్లించారా? ఆ డబ్బుతో బినామీ ఆస్తులు కూడబెట్టారా? అనే కోణంలో విచారణ సాగుతోంది. నానక్‌రామ్‌గూడ లోథా బస్తీలోని నీతూ బాయి ఇంటి నుంచే గంజాయి రిటైల్ దందా నడిచేదని అధికారులు అనుమానిస్తున్నారు. కుటుంబ సభ్యులు కూడా ప్యాకింగ్, అమ్మకాల్లో సహకరించారన్న ఆరోపణలపై లోతుగా దర్యాప్తు జరుగుతోంది.

ట్రెండింగ్, క్రైం
ఇయ్యాల్టి NEWS
Local 2 GlobaL
https://epaper.eyyaltynews.in/

# బిగ్‌బాస్‌లో కృష్ణుడు ఎంట్రీ.. ఓట్లన్నీ నీకే అన్న ఫ్యాన్స్!

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, సెప్టెంబర్ 3:**



బిగ్‌బాస్ సీజన్ 10కి రంగం సిద్ధమైంది. ఈసారి కామనర్స్‌తో పాటు క్రేజ్ ఉన్న సెలబ్రిటీలను కూడా హౌస్‌లోకి దింపేందుకు టీమ్ రెడీ అవుతోందట. ఇప్పటికే 'అగ్నిపరీక్ష' ద్వారా కొందరిని సెలెక్ట్ చేసి ఫిల్టర్ చేశారు. ఇక టాలీవుడ్ నటుడు కృష్ణుడు కూడా బిగ్‌బాస్ హౌస్‌లోకి అడుగుపెట్టనున్నాడనే టాక్ జోరందుకుంది.
'హ్యాపీడేస్', 'వినాయకుడు', 'విలేజ్‌లో వినాయకుడు', 'పోకిరి' వంటి సినిమాలతో మంచి గుర్తింపు తెచ్చుకున్న కృష్ణుడు.. కొంతకాలంగా సినిమాలకు, పాలిటిక్స్‌కు దూరంగా ఉన్నాడు. తాజాగా ఆయన సోషల్ మీడియాలో షేర్ చేసిన ఫొటోతో బిగ్‌బాస్ ఎంట్రీపై ఊహాగానాలు మరింత పెరిగాయి. "అన్నా.. హౌస్‌లో అదరగొట్టు, ఓట్లన్నీ నీకే!" "శివాజీలా సత్తా చూపించు" అంటూ ఫ్యాన్స్ కామెంట్లతో దుమ్మురేపుతున్నారు.





## దివ్యభారతి దుమ్మురేపే జోరు.. సౌత్‌లో ఉదయించే తార!

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, సెప్టెంబర్ 3:**

దక్షిణాది సినీ ఆకాశంలో దివ్యభారతి ఓ మెరిసే తారలా దూసుకొస్తోంది. తన అందం, చురుకైన నటన, ఆకట్టుకునే స్క్రీన్ ప్రెజెన్స్‌తో ప్రేక్షకుల దిల్‌లో చోటు సంపాదిస్తోంది. యూత్‌లో మంచి క్రేజ్ తెచ్చుకుంటూ.. టాలెంట్‌తో తనకంటూ ప్రత్యేక ఇమేజ్ క్రియేట్ చేసుకుంటోంది. గ్లామర్‌తో పాటు అభినయానికి కూడా ఇంపార్టెన్స్ ఇస్తూ సౌత్‌లో ఆశాజనకమైన యువ ప్రతిభగా ఎదుగుతోంది.

## కేతికా శర్మకు .. స్క్రీన్‌పై అదుర్స్ పోజ్!

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, సెప్టెంబర్ 3**

:దక్షిణాది సినీ రంగంలో కేతికా శర్మ తనదైన స్టైల్‌తో దూసుకుపోతోంది. చురుకైన యాక్టింగ్, గ్లామర్ లుక్, స్క్రీన్‌పై ఫుల్ ఎనర్జీతో ప్రేక్షకులను ఫిదా చేస్తోంది. ప్రతి సినిమాలో తన స్టైల్‌తో కొత్త ఇంప్రెషన్ కొడుతూ.. సౌత్‌లో క్రేజీ హీరోయిన్‌గా ఎదుగుతోంది. అందం, టాలెంట్, తెరపై అదిరిపోయే ప్రెజెన్స్‌తో కేతికా శర్మకు ఫ్యాన్స్‌లో మంచి క్రేజ్ పెరుగుతోంది.





## రాశి సింగ్‌కు ఫుల్ జోష్..

### సౌత్‌లో కొత్త గ్లామర్ డోస్!

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, సెప్టెంబర్ 3:**

తెలుగు సినీ ఇండస్ట్రీలో రాశి సింగ్ పేరు ఇప్పుడు మస్త్‌గా వినిపిస్తోం ది. తన తేజోవంతమైన అందం, యాక్టింగ్ టాలెంట్‌తో ఈ ముద్దు గుమ్మ ప్రేక్షకుల దిల్‌లో స్పెషల్ ప్లేస్ కొట్టేస్తోంది. సౌత్ సినిమా స్క్రీన్‌పై తనదైన స్టైల్‌తో మెరుస్తూ.. కొత్త ట్రెండ్‌కు తెరలేపుతోంది. అందం, అభినయం, స్క్రీన్ ప్రెజెన్స్‌తో రాశి సింగ్‌కి వరుస అవకా శాలు వస్తున్నాయంటూ సినీ వర్గాల్లో టాక్ నడుస్తోంది. రాబోయే సినిమాలతో ఈ బ్యూటీ ఇంకెంత హంగామా చేస్తుందో చూడాలి మరి..



## షూటింగ్‌కు పర్మిషన్ లేకుంటే.. సీన్ సితార్ అయితది!

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, సెప్టెంబర్ 3:**

సినిమా షూటింగ్ అంటే కెమెరా, యాక్షన్‌తోనే కాదు.. పర్మిషన్లు, పైసలతో కూడా పెద్ద తలనొప్పే అంటున్నారు సీనియర్ ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్ యెగనంద్. లొకేషన్‌ను బట్టి రోజుకు రూ. 50 వేల నుంచి రూ. 2 లక్షల దాకా అద్దెలు ఉంటాయని చెప్పారు. పోలీస్ బందోబస్తుకు అధికారికంగా భారీ ఖర్చే అవుతుందని తెలిపారు.
ఇక 'విక్రమార్కుడు' షూటింగ్ టైమ్‌లో గాలిదొడ్డి వెనుక క్వారీలో పర్మిషన్ తీసుకున్నా.. ఓనర్‌తో వివాదం రేగిందట. రాళ్ల దాడిలో దర్శకుడు ఎస్.ఎస్. రాజమౌళి చేతికి, యెగనంద్ తలకు గాయాలయ్యాయని తెలిపారు. రాజమౌళి కారు అద్దం కూడా ధ్వంసమైందట. పోలీసులు కేసు పెట్టగా.. వ్యవహారం దాదాపు రెండేళ్లు నడిచిందని, చివరకు క్వారీ ఓనర్ నష్టపరిహారం ఇచ్చి క్షమాపణ చెప్పాడని యెగనంద్ వెల్లడించారు.



## గాయం గోల.. విజయ్‌తో రష్మికకు ఫుల్ హోలిడే!

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, సెప్టెంబర్ 3:**

'మైసా' షూటింగ్‌లో డ్యాన్స్ చేస్తూ తుంటికి గాయం కావడంతో రెస్ట్ తీసుకుంటున్న రష్మిక మందన్న.. ఇప్పుడు కోలుకుని మళ్లీ సెట్స్‌లోకి రావడానికి రెడీ అవుతోంది. ఈ గ్యాప్‌లో భర్త విజయ్ దేవరకొండతో గడిపిన టైమ్ గురించి ఓ ఇంటర్వ్యూలో ముచ్చటించింది. పెళ్లి తర్వాత వరుస ప్రాజెక్టులతో బిజీగా ఉండటంతో దాదాపు మూడు నెలలు ముఖాముఖి కలవలేకపోయామని, ఫోన్‌లోనే టచ్‌లో ఉన్నామని చెప్పింది. ఈ గాయం తమకు కాస్త బ్రేక్ ఇచ్చి కలిసి ఉండే ఛాన్స్ ఇచ్చిందేమో అంటూ నవ్వింది. విజయ్‌కు థ్రిల్లర్లు, సీరియస్ డ్రామాలు ఇష్టమైతే.. తనకు కొరియన్ డ్రామాలంటే పిచ్చి అని చెప్పింది. చివరికి విజయ్‌ను కూడా కొరియన్ షోలకు ఫ్యాన్ చేసిందట. "ఇలా కలిసి ఉండటం బాగుంది.. కానీ ప్రతిసారీ గాయపడొద్దు" అంటూ విజయ్ ఆటపట్టించేవాడని రష్మిక చెప్పుకొచ్చింది.

## కూతురు అడిగిందని.. డేగకు ? 3.85 కోట్లు ఫిదా!

**5 నిమిషాల్లోనే డీల్ ఓకే.. దుబాయ్ షేక్ దిల్ దాదాగిరి!**

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, సెప్టెంబర్ 3:**



కూతురు కోరిక అంటే ఆ తండ్రికి ఫుల్ సీరియస్.. అరుదైన తెల్ల ఫాల్కన్ కావాలనడంతో.. దుబాయ్‌కు చెందిన ఓ షేక్ ఏకంగా రూ3.85 కోట్లు మంచినీళ్లలా ఖర్చు పెట్టేశాడట. అబుదాబిలో జరుగుతున్న ADIHEX 2026 వేలంలో అమెరికాలో పెంచిన 'ఖార్మోషా ప్యూర్ అల్ట్రా వైట్' ఫాల్కన్‌ను 1.5 మిలియన్ యూఏఈ దిర్హమ్‌లకు దక్కించుకున్నాడు. పూర్తిగా తెల్లని ఈకలు, అరుదైన రంగు, ప్రత్యేకమైన శారీరక లక్షణాలతో ఈ ఫాల్కన్ వేలంలో హాట్ టాపిక్‌గా మారింది.
సుమారు కిలో బరువు ఉన్న ఈ పక్షి ఈ ఏడాదిలో ఇప్పటివరకు నమోదైన అత్యధిక ధర పలికిన ఫాల్కన్‌గా రికార్డ్ సృష్టించింది. మొత్తానికి.. కూతురు అడిగింది, షేక్ కొనిచ్చాడు.. డేగ కోసం కోట్లే ఖర్చు చేశాడు!



## భార్యకు మత్తు.. 20 ఏళ్లుగా దారుణం!

### 12 మందితో కలిసి అఘాయిత్యం..

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, సెప్టెంబర్ 3:**

బ్రిటన్‌లో ఒళ్లు గగుర్పొడిచే కేసు కోర్టుకెక్కింది. భార్యకు తెలియకుండా ఆహారం, కూల్‌డ్రింక్స్‌లో మత్తు మందులు కలిపి.. ఆమె స్పృహ కోల్పోయిన తర్వాత ఇతర పురుషులను ఇంటికి పిలిచి లైంగిక దాడులకు పాల్పడినట్లు 60 ఏళ్ల భర్తపై ఆరోపణలు నమోదయ్యాయి. మాంచెస్టర్‌లోని మిన్‌షల్ స్ట్రీట్ క్రౌన్ కోర్టులో విచారణ జరుగుతోంది. భర్తపై అత్యాచారం, దాడి, అసభ్యకర చిత్రాల షేరింగ్ సహా మొత్తం 48 అభియోగాలు నమోదయ్యాయి. వీటిలో 15 నేరాలను అంగీకరించగా.. 33 ఆరోపణలను ఖండించాడు. మరో 12 మంది నిందితులపై కూడా అత్యాచారం, కుట్ర, దాడి కేసులు విచారణలో ఉన్నాయి. నిందితుల్లో పారామెడిక్స్, మాజీ ఫుట్‌బాల్ క్లబ్ నిర్వాహకులు ఉన్నట్లు సమాచారం. బాధితురాలి గోప్యత కోసం భర్త పేరును అధికారులు వెల్లడించలేదు.



## బిల్లు కట్టలేదని...యువతికి గుండు.. బార్‌లో వింత పంచాయితీ!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, సెప్టెంబర్ 3:**

బార్ బిల్లు కట్టేందుకు చిల్లిగవ్వ లేకపోవడంతో ఓ యువతి అక్కడి నుంచి జారుకునే ప్రయత్నం చేసిందట. కానీ సిబ్బంది రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకుని.. పోలీసుల దాకా పోకుండా వింత రాజీ కుదుర్చుకున్నారని వార్తలు. బిల్లు బదులు ఆమె పొడవాటి జుట్టును 'హెయిర్ పర్చేజ్ కాంట్రాక్ట్' కింద తీసుకునేందుకు ఒప్పందం చేసుకున్నారట. వెంటనే బార్‌టెండర్ ఎలక్ట్రిక్ రేజర్‌తో ఆమె జుట్టును పూర్తిగా తొలగించినట్లు కథనాలు చెబుతున్నాయి. కట్ చేసిన జుట్టును విరాళంగా ఇస్తామని సిబ్బంది చెప్పారట. వీడియో వైరల్ కావడంతో సోషల్ మీడియాలో రచ్చ మొదలైంది. సిబ్బంది తీరుపై తీవ్ర విమర్శలు రావడంతో థాయ్‌లాండ్ అధికారులు విచారణకు ఆదేశించారు. ఒత్తిడిలో కుదిరిన ఒప్పందం చెల్లదని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.

ON BEHALFOF RRR MEDIA PVT LIMITED ..2-3-606/49/4.. PATELNAGER.. AMBER PET, HYDERABAD, TELNGANA.. 500013,
EDITOR: RAMANRAJU RATHNA, RNI NO TG/2024/1093.. email:ramannews9@gmail.com..phon 9949152838, 7013794396